ప్రజాశక్తి
మంగళవారం 15 జులై 2025 5 అనంతపురం

సమ్మె నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామిరెడ్డి

# స్పందించకుంటే సమ్మె ఉధృతం

◆ మున్సిపల్ కార్మికుల హెచ్చరిక ◆ జిల్లా వ్యాప్తంగా నిరసనలు

**ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్**

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె జిల్లా వ్యాప్తంగా సోమవారం నాడు రెండవ రోజు కొనసాగింది. ఆయా ప్రాంతాల్లో కార్మికులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతపురం నగరపాలక సంస్థ ఎదుట నిరసనలో భాగంగా వంట వార్పు చేపట్టారు. కార్మికుల సమ్మెకు సిఐటియు నగర ఉపాధ్యక్షులు రామిరెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం వీడాలన్నారు. జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.13 వేల చాలీచాలని వేతనాలు కార్మికులు ఎలా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని కోరారు. లేకపోతే కలిసి వచ్చే సంఘాలను కలుపుకుని మున్సిపల్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజా మాట్లాడుతూ కరోనా సమయంలో సైతం మున్సిపల్ కార్మికులు ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వహించారన్నారు. అలాంటి కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరం అన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కార్మికులు, కార్మిక సంఘాల మధ్య చిచ్చుపెట్టి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇలాంటి పనులను మాని కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం నగర గౌరవ అధ్యక్షులు గోపాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున, సంజీవరాయుడు, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఓబులపతి, మురళి, కోశాధికారి పోతులయ్య, పారిశుధ్య వర్కర్ యూనియన్ నగర కార్యదర్శి, తిరుమలేశు, బండారి ఎర్రిస్వామి లక్ష్మీనరసమ్మ, లక్ష్మీనారాయణ, బత్తల ఆది, కోనప్ప,పెన్నా, రవి కిరణ్, శివన్న, లక్ష్మి, జగదీష్, సుబ్బిరెడ్డి, గౌరీ పాల్గొన్నారు.

# అర్జీలకు పరిష్కారం చూపండి : కలెక్టర్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించే ప్రతి అర్జీను పరిశీలించి దాని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 800 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే దాని పరిష్కరించేందుకు వీలుంటుందన్నారు. ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. "సేవ్ వాటర్- యూజ్ వాటర్" అనే వినూత్న కార్యక్రమం ద్వారా పబ్లిక్ ట్యాప్స్, బోర్ వెల్స్ వద్ద వథా నీటిని భూమిలో ఇంకింప చేయడానికి వీలుగా సోక్ పిట్స్, వర్షపు నీటి నిల్వ కోసం ఫార్మ్ పాండ్స్ ను ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. బడి బయట పిల్లలు బడి బయట ఉండకుండా ఏదో ఒక పాఠశాలలో ఆయా తరగతుల్లో చేర్పించాలన్నారు. మంగళవారం లోపు పి - 4 బంగారు కుటుంబానికి సంబంధించి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పూర్తిస్థాయిలో లక్ష్యసాధన చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఒ మలోలాతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అర్జీదారులకు అర్థమయ్యేలా బొమ్మలు, వీడియోలు రూపొందించాలి**

వివిధ రకాల రెవెన్యూ, ఇతర ప్రభుత్వ సేవల గురించి పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలను అందించే అర్జీదారులకు అర్థమయ్యే భాషలో బొమ్మలు, వీడియోలు రూపొందించాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ తెలియజేశారు. అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో ఏముంది.. తహాశీల్దార్, ఆర్డీవో, జెసి కోర్టులు అంటే ఏమిటి అనేదానిపై వీడియోలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఎ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు చంపుకుని..!

## నష్టాలే మిగిలాయి..!

"ఈ ఫొటోలో కన్పిస్తున్న రైతు పేరు రాజశేఖర్. నార్పల మండల కేంద్రానికి చెందిన ఈయన తనకున్న 4.50 ఎకరాల్లో 400 మామిడిచెట్లు సాగు చేశాడు. పదేళ్ల వయస్సున్న చెట్టుకు ఇప్పటి వరకు ఒక్కో చెట్టుకు రూ.35వేలు ఖర్చు చేశాడు. ప్రతి ఏడాది పంట చేతికొచ్చే సమయంలో ధరలు పడిపోవడంతో నష్టాలను చవిచూశాడు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి పునరావృతం కావడంతో చేసేది లేక దాదాపు 200 మామిడి చెట్లను ఇటీవల తొలగించేశాడు. పంట చేతికంది లాభాలు చూస్తునన్న ఆశ ఒక్క ఏడాది లేకుండా ప్రతి ఏడాది నష్టాలే మిగిలాయి. వేరే దారి లేకనే మనసు చంపుకుని తొలగించేశానంటూ రైతు రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## భవిష్యత్తుపై ఆశ లేదు..!

"నార్పల మండల పరిధిలోని కురుగానపల్లి గ్రామానికి చెందిన రైతు నాగిరెడ్డి తనకున్న 5 ఎకరాల్లో 90 మామిడి చెట్లు సాగు చేశాడు. ఆరేళ్ల వయస్సున్న చెట్లు ఉన్నాయి. ఇప్పటి వరకు ఒక్కో చెట్టుపై రూ.30 వేలు ఖర్చు చేశాడు. ప్రతి ఏడాది పంట చేతికొచ్చే సమయంలో ధరలు పడిపోవడం, తెగుళ్లు సోకి నష్టాలు వెంటాడాయి. దీంతో రైతు నాగిరెడ్డి ప్రొక్లైనర్‌తో చెట్లను తొలగించేశాడు. ఆదాయం వస్తుందని కన్నబిడ్డల్లా పెంచుకున్న తోటలను నరికివేస్తుంటే గుండె తరుక్కుపోతోందంటూ రైతు నాగిరెడ్డి నిస్సాహయతను వ్యక్తం చేశాడు.

◆ మధురఫలం.. దక్కని ఫలితం..

◆ ధర పతనంతో మామిడి రైతు డీలా

◆ పెట్టుబడులు చేతికందని దుస్థితి

◆ చేసేది లేక చెట్ల తొలగింపు

◆ కలపగా మారుతున్న మామిడి చెట్లు

మధుర ఫలం మామిడి నేల చూపులు చూస్తోంది. ఇష్టపడి తినే పండు ఇప్పుడు ధరలేక దాని మనుగడనే కోల్పోతోంది. ఏడాదికేడాది ధరలు పడిపోవడంతో మామిడి రైతు డీలా పడ్డాడు. కనీసం పెట్టుబడులు కూడా చేతికందకపోవడంతో చేసేది లేక మామిడి రైతులు కన్నబిడ్డల్లా సాగు చేసిన మామిడి తోటలను నరికేసుకుంటున్నారు. మధుర ఫలానికి ఆశలు నిర్జీవమైన నేపథ్యంలో భవిష్యత్తుపై ఆశలను'చంపు'కుని పొలాల్లో చెట్లను తొలగించి కలపగా విక్రయించేస్తున్నారు. అనంతపురం జిల్లా నార్పల మండలంలో గత కొంతకాలంగా మామిడి రైతులు చెట్లను తొలగించేస్తున్నారు. ప్రతి ఏడాది నష్టాలను చవిచూడడం కన్నా తొలగించడమే మేలంటూ రైతులు కన్నీటి పర్యవంతం అవుతున్నారు.

**ప్రజాశక్తి-నార్పల**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మామిడి సాగు అధికంగా ఉంది. మామిడి పంట సాగు చేస్తే లాభాలు రాకున్నా నష్టాలు రావనేది రైతుల ధీమా. ఇలాంటి పంట ప్రస్తుతం నేల చూపులు చూస్తోంది. నష్టాల మామిడిని సాగు చేయలేక చాలా మంది ఆ చెట్లను తొలగించేస్తున్నారు. నార్పల మండల వ్యాప్తంగా దాదాపు 1600 ఎకరాల్లో మామిడి సాగవుతోంది. దశాబ్దకాలంతో పోలిస్తే మామిడి సాగు గణనీయంగా పెరిగింది. బోరుబావుల కింద నీరున్న వారు పండ్లతోటలు సాగు చేయాలనే ఆలోచన వస్తే మామిడి పంటకు ప్రాధాన్యత ఇస్తున్నారు. బాగా కాత వచ్చే సమయానికి ఒక్కో చెట్టుకు రైతు రూ.25 నుంచి రూ.35 వేల వరకు ఖర్చు చేస్తున్నాడు. ఇటీవల కాలంలో మామిడి ధర పూర్తిగా తగ్గిపోయింది. వినియోగదారునికి అమ్మే ధర ఒకటైతే మామిడి రైతు నుంచి వ్యాపారులు కొనే ధర మరోలా ఉంటోంది. ఈ ఏడాది రైతు నుంచి కిలో రూ.5కు మించి కొననట్లు తెలుస్తోంది. మామిడికి కనీస మద్దతు ధర కూడా లేకపోవడంతో కాయలను తోటల్లోనే ఉంచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ధర వస్తుందన్న ఆశతో రైతులు ఎంతో శ్రమకోర్చి కాయలను తొలగించి మండీలకు తీసుకుని వెళ్తే అక్కడ వాటిని కొనేవారే కరువవుతున్నారు. కనీసం రవాణా ఖర్చులు కూడా చేతికందని పరిస్థితి కన్పిస్తోంది. మద్దతు ధరపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటల్లాగానే మిగులుతున్నాయి. మద్దతు ధర లేక, కాయలను కొనే వ్యాపారులు లేక ఈ ఏడాది రైతులు పెద్ద ఎత్తున నష్టాలను చవిచూశారు.

కలపగా తరలిపోతున్న మామిడి చెట్లు

**మామిడి చెట్ల తొలగింపు**

మామిడికి గిట్టుబాటు ధర లేక నార్పల మండలంలోని పలు గ్రామాల్లో మామిడి చెట్లను రైతులు తొలగించేస్తున్నారు. నరికివేసిన చెట్లను కలపగా విక్రయించేస్తున్నారు. కొందరు రైతులు తోటల్లోనే కాయలను అలానే వదిలేస్తున్నారు. పదేళ్ల క్రితం చెట్లను సైతం తొలగించేస్తున్నారు. నార్పల మండలంలోనే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది మామిడి రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. పరిస్థితి ఇలానే కొనసాగిస్తే భవిష్యత్తులో మామిడి పంట కన్పించదనే భావన రైతుల్లో వ్యక్తం అవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పండ్ల తోటలకు మద్దతు ధరను మాటల్లో కాకుండా చేతల్లో అమలు చేసి ఆదుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

జెసిబితో కురగానిపల్లిలో రైతు నాగిరెడ్డికి చెందిన మామిడిచెట్ల తొలగింపు..

# హెచ్ఎల్సీకి 22 టిఎంసిలు కేటాయిస్తాం

## ఎస్ఇ నారాయణ నాయక్

**ప్రజాశక్తి-బొమ్మనహాల్**

తుంగభద్ర నుంచి హెచ్ఎల్సీకి 22 టిఎంసిల నీటిని కేటాయించేందుకు కృషి చేస్తున్నట్లు హెచ్ఎల్సీ ఎస్ఇ నారాయణ నాయక్ తెలిపారు. జిల్లా సరిహద్దు తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువ ఆంధ్ర కర్ణాటకకు తాగునీరు అందిస్తున్న ప్రధాన కాలువను సోమవారం నాడు జలాశయం సూపరింటెండెంట్ ఇంజినీర్ నారాయణ నాయక్ పరిశీలించారు. 105 కిలోమీటర్ల కాలువ పరిశీలన అనంతరం విలేకరులతో మాట్లాడారు. తుంగభద్ర జలాశయం ట్రిబ్యునల్ కమిటీ తీర్మానంలో హెచ్ఎల్సీకి 22 టిఎంసిలు కేటాయించారన్నారు. ఆ నీటిని అందించడానికి జలాశయం నుంచి ఎలాంటి ఆటంకాలు లేవని తెలిపారు. సరిహద్దులో రోజూ 1200 క్యూసెక్కులు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్రకు సాగునీరు 20వ తేదీ పైబడి వచ్చే అవకాశం ఉందన్నారు. మరమ్మతులు కారణంగా జరిగిన ఆలస్యం ఆంధ్రప్రాంత రైతులకు నష్టం కలిగిందన్నారు. ఈ పనులు సకాలంలో పూర్తయితే 20వ తేదీకైనా నీరు జిల్లాకు చేరుతుందని తెలియజేశారు. తుంగభద్ర జలాశయం నుంచి 1400 క్యూసెక్కుల నీటిని హెచ్ఎల్సికి అందిస్తున్నామని, అందులో ఆంధ్ర సరిహద్దుకు 500 క్యూసెక్కుల చేరినట్లు తెలిపారు. తుంగభద్ర జలాశయం నీటిమట్టం జలాశయంలో నవంబర్ నాటికి ఇంకా పెరిగితే ఆంధ్రకు నీరు పెరిగే అవకాశం ఉందన్నారు. నీరొస్తే రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునే వీలుందన్నారు.

# ఎయిడెడ్‌లోనూ మధ్యాహ్న భోజనం అమలు చేయండి

## ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

ఎస్ఎస్‌బిఎన్ కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి, పాఠ్యపుస్తకాలు అందజేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నగరంలోని ఎస్-ఎస్‌బిఎన్ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓతూరు పరమేష్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ కళాశాలను సందర్శించి తాము అధికారంలోకి వస్తే ఎస్ఎస్‌బిఎన్‌కు అండగా ఉంటామని మాట ఇచ్చారన్నారు. ఎయిడెడ్ కళాశాలల ప్రయివేటీకరణ జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక విద్యా సంస్థలను నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఎయిడెడ్ విద్యా సంస్థల్లోనూ మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాల పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత, ఉపాధ్యక్షుడు గిరి, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు విజయ్, సాయి, విజయ్, కిరణ్, జస్వంత్, వరుణ్, బన్నీ, చరణ్ పాల్గొన్నారు.

# బకాయి వేతనాల కోసం ఆందోళన

## కలెక్టరేట్ వద్ద శ్రీరామిరెడ్డి కార్మికుల నిరసన

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న శ్రీరామిరెడ్డి కార్మికులు, సిఐటియు నాయకులు

శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న ట్రంక్‌లైన్ కార్మికులకు బకాయి పడ్డ 5 నెలల వేతనాలు, 26 నెలల పిఎఫ్ బకాయిలు, బెళుగుప్ప లైన్‌లో 130 మంది కార్మికులకు బకాయి పడ్డ 7 నెలల వేతనాలు, 40 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో శ్రీరామిరెడ్డి కార్మికులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. గేటు ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కారవ వేదికలో కలెక్టర్ వినోద్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ ఫేజ్-1 ట్రంక్ లైన్ కార్మికులు, బెళుగుప్ప కార్మికులకు సంబంధించిన బకాయిలు సదరు కాంట్రాక్టర్‌కు చెల్లిస్తే తప్పా కార్మికులకు వేతనాలు, పిఎఫ్ అందని పరిస్థితి నెలకొందన్నారు. హిందూపురం, పరిగి, ఫేజ్-4 కళ్యాణదుర్గం, రాయదుర్గం, మడకశిర కార్మికులకు బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించాలన్నారు. తక్షణమే కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించాలని కోరారు. బకాయిలన్నీ చెల్లించి కార్మికుల సమ్మెను విరమింపజేయాలన్నారు. స్పందించిన కలెక్టర్ వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి కార్మికుల యూనియన్ అధ్యక్షులు ఆర్.ఎర్రిస్వామి, టి.చిక్కన్న, సహాయ కార్యదర్శి కె.ఈశ్వర్ పాల్గొన్నారు.

# కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో పాల్గొన్న కౌలు రైతుసంఘం నాయకులు

**ప్రజాశక్తి-ఉరవకొండ**

కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటేషులు డిమాండ్ చేశారు. సోమవారం వజ్రకరూరు మండల పరిధిలోని తట్రకల్లు గ్రామంలో కౌలు రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఆంజనేయస్వామి, ఈశ్వర స్వామి ఆలయాలకు సంబంధించిన భూములను సాగు చేసుకుంటున్న కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు ఇచ్చేవిధంగా అధికారులపై ఒత్తిడి తీసుకొద్దామన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా లోకేష్, ఉపాధ్యక్షులుగా బండెప్ప, కార్యదర్శి వెంకటేశులు, కమిటీ సభ్యులుగా లక్ష్మీదేవి, రుద్రప్ప, రఘు, మారెప్ప, రాధమ్మను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు మోపిడి సుంకన్న, కడమలకుంట రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం తనిఖీ

**ప్రజాశక్తి-ఉరవకొండ**

ఉరవకొండలోని ఇందిరానగర్‌లో ఉన్న 19వ అంగన్వాడీ సెంటర్‌ను ఎస్సీ, ఎస్టీ డివిజినల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కౌకుంట్ల రవి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులోఉ భాగంగా సెంటర్‌లో ఎంతమంది పిల్లలు ఉన్నారు..సెంటర్‌కు రావాల్సిన కోడిగుడ్లు, పాలు సక్రమంగా వస్తున్నాయా.. లేదా.. అని తెలుసుకున్నారు. తర్వాత రిజిస్టర్‌ను పరిశీలించారు. శాశ్వత అంగన్వాడీ భవనం లేకపోవడంతో ఆరునెలలకు ఒకచోట సెంటర్‌ను నిర్వహించుకోవాల్సి ఉందని, శాశ్వత అంగన్వాడీ భవనం మంజూరుకు సహకరించాలని అంగన్వాడీ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి

**ప్రజాశక్తి-పెద్దపప్పూరు**

ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి ఉపాధ్యాయుడుగా మారారు. కొద్దిసేపు విద్యార్థిగా కూడా మారి పలు విషయాలను పంచుకున్నారు. సోమవారం మండలం కేంద్రంలోని జెడ్పీహెచ్ హైస్కూల్‌ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులతో ముచ్చటించారు. ముఖ్యంగా విద్యార్థులు ఇంగ్లీష్ చదువుతుంటే ఆనందం వ్యక్తం చేశారు. మన స్కూల్ విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు చెప్పే విషయాన్ని క్లాస్‌రూమ్‌లో వింటే ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. ఏవైనా సబ్జెక్టుల అర్థం కాని విషయాలు ఉంటే అడిగి తెలుసుకోవాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి యూనిఫాం, షూస్, బ్యాగు, బూట్లతో రావాలని సూచించారు. అనంతరం జూనియర్ కళాశాలను పరిశీలించారు. మరుగు దొడ్లు, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఓబుళపతి, ఎంపిడిఒ శకుంతల, సీనియర్ టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, ఎస్‌వి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

**ఆసుపత్రి పరిశీలన**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యురాలు ప్రీతిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణం అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోగులు ఉపయోగించే మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు.

విద్యార్థులకు పాఠాలు చెబుతున్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి

పార్వతమ్మకు నివాళులర్పిస్తున్న సిపిఎం, ఐద్వా నాయకులు

# వీకే పార్వతమ్మకు పలువురి నివాళి

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు వికె ఆదినారాయణరెడ్డి సతీమణి వీకే పార్వతమ్మ మృతికి పలువురు నాయకులు నివాళుర్పించారు. ఇందులో భాగంగా సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, ఐద్వా ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జిల్లా అధ్యక్షురాలు శ్యామల, చంద్రిక, తదితరులు పార్వతమ్మ పార్థీవదేహానికి పూలమాలలు వేసి అంజళి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె జీవితమంతా కమ్యూనిస్టు ఉద్యమానికి చేదోడుగా నిలిచిన పార్వతమ్మ జీవితం ఆదర్శప్రాయమన్నారు. మహిళల సమస్యలపై జిల్లాలో ఎనలేని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వీరితోపాటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి అంజళి ఘటించారు.

# స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ధర్నా

**ప్రజాశక్తి-గుత్తి**

పేదలపై పెనుబారం మోపే స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ సోమవారం పట్టనంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్‌మీటర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. సెకీ ఒప్పందం రద్దు చేసి పాత మీటర్లను కొనసాగించాలన్నారు. సర్దుబాటు పేరుతో విపరీతమైన ఛార్జీలు వేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచిపోయి ప్రజల పైన భారాలు వేయడానికి చూస్తోందని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున సిఐటియు మండల అధ్యక్షుడు ఎం.మల్లేష్, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, చందు, నారాయణస్వామి, మారి బావమ్మ, రెడ్డమ్మ, మున్ని, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

**TADIPATRI MUNICIPALITY**

**"e" Procurement Notice**

**Nos.22/2025-26/E1, 01,08,09,16,17,19/2025-26/E1(2nd Call), 02/2025-26/E1(3rdCall)**

General Fund 8 Nos works with value of Rs.73.84 Lakhs download Starting Date:15-07-2025 at 10:00 A.M & Last Date: 22-07-2025 & 29-07-2025 at 03:00 P.M and details of the Name of work, Tender Document, Eligibility Criteria and EMD details etc., may be seen on e-procurement website : **tender.apeprocurement.gov.in**

**Any further information contact (in office hours) : + 91 8096901750**

**Commissioner,
Tadipatri Municipality**

# బెదింపులకు భయపడేదిలేదు..

## మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల వాంటావార్పు-బెదిరింపులు ఆపాలి-ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు

**ప్రజాశక్తి-రాయదుర్గం**

రాయదుర్గంలో రోడ్డుపైనే భోజనం చేస్తున్న కార్మికులు, యూనియన్ నాయకులు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో అధికారుల బెదిరింపులకు భయపడేది లేదని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎటీఎం నాగరాజు అన్నారు. ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం రాయదుర్గం మున్సిపల్ కార్యాలయం ముందు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. అక్కడే రోడ్డుపైనే కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేపట్టినా ఉన్నతాధికారుల్లో ఏమాత్రం చలనం లేకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ జీవితాలు బాగుపడతాయని ఆశించిన కార్మికులకు నిరాశే మిగిలిందన్నారు. కార్మికుల సమస్యలపై కూటమి ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. పైగా సమ్మెను అణిచివేసేందుకు అధికారులతో ఉద్యోగాలను తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడడం, బాధాకరమన్నారు. మరికొన్ని మున్సిపాలిటీల్లో బదిలీ కార్మికులతో పనులు చేయించుకుంటామని నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఇంజినీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 17వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. సమ్మెకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున, మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ రాయదుర్గం అధ్యక్షులు తిప్పేరుద్ర, సభ్యులు నరసింహులు, మైలారి, ఇస్మాయిల్, సీనా, బసప్ప, ఓబన్న, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**తాడిపత్రి :** మున్సిపల్ కార్మికుల డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె ఎపి రైతుసంఘం సంపూర్ణ సంఘీభాం తెలిపింది. మున్సిపాలిటీ ఇంజినీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 35 సాధన కోసం చేపట్టిన సమ్మె సోమవారానికి రెండోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీవో నెంబర్ 15 సవరించాలని, వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, దహన సంస్కారాలకు 20000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**గుత్తి :** సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం రెండోరోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికుల యూనియన్ అధ్యక్షుడు ఎస్.రాజా, యూనియన్ కార్యదర్శి రవిశంకర్, ఉపాధ్యక్షుడు ఎస్ఏ.మురళి, సహాయ కార్యదర్శులు నరసింహ, ఆది, కోశాధికారి నక్క శేఖర్, నాయకులు శ్రీనివాసులు, సాదిక్, బాబా, శేఖర్, పారిశుధ్య కార్మికుల సంఘం కార్యదర్శి ఎన్. రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు కళ్లుగా అభివృద్ధి, సంక్షేమం

## 'తొలి అడుగు'లో ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

**ప్రజాశక్తి-తాడిపత్రి**

వృద్ధురాలి చేయి పట్టుకుని నడుస్తున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి తెలిపారు. సోమవారం తాడిపత్రిలోని నంద్యాల రోడ్డు, సీపీఐ కాలనీలో 'సుపరిపాలలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వృద్ధాప్య పెన్షన్లు, తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలను అమలు చేశామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు వివరించారు. అలాగే యువతకు ఉపాధి కల్పన అవకాశాలు మెరుగుపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE ANANTHAPURAMU**
**I.A. No.1327/2024 in O.S.No.93/2024**

**Between:**
P.Hemalatha and Others **...Petitioners/Plaintiffs**
**And**
P.Lakshmi Narayana Reddy and others **...Respondent/ Defendants**

**Notice to the Respondants**

**R1:**P.Lakshmi Narayana Reddy S/o Late P.Subba Reddy, Kurugunta (V&P), Anantapuramu Mandal.
**R2:**P.Jagan Mohan Reddy, S/o late P.Subba Reddy,, Kurugunta (V&P),Anantapur (M)
**R3:**P.Jagannatha Reddy S/o Subba Reddy, Kurugunta (V&P), Anantapuramu Mandal,
**R4:**P.Vijaya Bhaskar Reddy, S/o P.Subba Reddy,, Kurugunta (V&P), Anantapur (M)
**R5:**P.Nagarathnamma, W/o G.Kesava Reddy, Rachanapalli Village, Anantapur (M)
**R6:**B.Sarojamma, Wife of B.Rama Krishna Reddy, D.No.4, Kalyandurg Road, Papampeta, Anantapur
**R7:**Ramatulasamma, W/o Late Narasimha Reddy, Kurugunta (V&P), Anantapuramu Mandal
**R8:**C.Leelavati, W/o C.Pulla Reddy, D.No.4/883, Kalyandurg Road, Papampeta, Anantapuramu
**R9:**Bommana Obi Reddy, S/o Bommana Ramakrishna Reddy, R/o East Narasapuram, Singanamala Mandal,
**R10:**P.Suryakala wife of P.Lakshminarayana Reddy, Kurukunta Village, Anantapur (M)
**R11:**P.Sri Devi W/o P.Jagannatha Reddy,, Kurukunta Village, Anantapuramu Mandal,
**R12:**P.Pushpalatha W/o P.Jagan Mohan Reddy, Kurukunta Village, Anantapur (M)
**R13:** P.Padmavati W/o P.Vijaya Bhaskar Reddy,, Kurukunta Village, Anantapur (M)
**R14:** Malinti Lakshmi Narayana, S/o late M.Narayanappa,, Tapovanam, Anantapuramu Town,
**R15:** K.Bayapa Reddy son of K.Narayana Reddy, R/o Kattakindapalli Village, Anantapuram (M)
**R16:**M.Siva Reddy son of M.P.Narayana Reddy, R/o Kattakindapalli Village, Anantapur (M)
**R17:**M.Nagabhupal Reddy son of M.Surya Narayana Reddy, R/o Tadimarri Village Mandal,
**R20:**Garudappagari Rohini wife of G.Venkata Rao, R/o D.No.3-66, Tapovanam Anantapuramu Town.
**R21:**E.Akkamma wife of K.Narayana Reddy, R/o 12-824 Sai Nagar 4th Cross, Anantapuramu Town.
**R22:**Boggu Narappa son of B.Yellappa, R/o Nagireddy palli village, Anantapuramu Rural Mandal,.
**R25:**M.Radha Krishna Murthy S/o Vadiavarlu, Dwaraka Nagar, Anantapuramu Town
**R26:**Ralla Palli Ramanjineyulu S/o R.Pedda Anjaneyulu,R/o Karutlapalli Village, Kuderu Mandal,
**R27:**C.Suresh Babu S/o C.Garudappa, R/o D.No.18-1-47, Neeruganti Street, Old Town, Anantapuramu Town.
**R28:**D.Srinivasulu son of D.Venkataramudu, R/o Bandameedapalli Village, Rapthadu Mandal,
**R29:** Jyothi Murali Krishna S/o J.Srinivasulu, R/o D.No.23-302, Amidala Street, Old Town, Anantapuramu Town.
**R30:**V.Narayana Reddy S/o V.Sankar Reddy, R/o M.Agraharam Village, Maddikeri Mandal, Kurnool District.
**R31:**R.Prasanna W/o R.Raja Gopal, R/o Karutlapalli Village, Kuderu Mandal,
**R33:** B.Akkamma W/o Late G.Sriramulu, R/o Kadadara Kunta village, Kuderu Mandal, Anantapur Dist.
**R34:**N.Mahaboob Basha S/o Late Syed Hussain, r/o D.No.9-594, Rajiv Colony Panchayat, Anantapuramu Town.
**R35.** N.Nabi Rasool S/o Late Syed Hussain, R/o D.No.8-594, Rajiv Colony Panchayat, Anantapuramu Town.
**R36:**P.Amarnath Reddy S/o P.Narayana Reddy, R/o Gulyam village, Kambaduru, Mandal,
**R37:**C.Venkata Lakshmamma wife of C.Rama Krishna Reddy,,R/oD.No.13-1-453, M.G.Colony, Anantapuramu Town.
**R38:** G.Mallikarjuna Reddy S/o Late G.Rami Reddy, R/o D.No.13-1-95, M.G.Colony, Anantapuramu Town.
**R40:** G.Ganga Devi W/o G.Chandrasekhar, r/o D.No.17-372-B92, Venugopal Nagar, Anantapuramu Town.
**R41:** G.Prameelamma wife of G.P.Narayana Swamy, r/o Kadadara Kunta Village, Kuderu Mandal,
**R42:** Mekala Vandana wife of M.Gopinatha, R/o D.No.13-2-445, Ramachandra Nagar, Anantapuramu Town
**R43:**G.Bala son of Kullayappa, R/o D.No.17-372-B92, Venugopal Nagar, Anantapuramu Town
**R44:**B.Srivani wife of B.Bala, R/o D.No.17-372-B92, Venugopal Nagar, Anantapuramu Town.
**R45:**Mekala Cheruvu Sumana wife of M.Ramu, D.No.13-2-445, Ramachandra Nagar, Anantapuramu Town.
**R46:**D.Vonnur Bee wife of D.Masthan Vali, Aged 56 years, D.No.17-726, Venugopal Nagar, Old Town, Anantapur

పై నెంబరు కేసులో Respondents అయిన మీ హాజరు నిమిత్తము 19-07-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

**(By order of the court)**
**N.R.K.MOHAN,**
**Advocate, Anantapuramu,**
**Cell:9440787100**

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE, ANANTHAPURAMU**
**O.S.No.93/2024**

**Between:**
P.Hemalatha and Others **...Plaintiffs**
**And**
P.Lakshmi Narayana Reddy and others **... Defendants**

**Notice to the Defendants**

**D1:** P.Lakshmi Narayana Reddy S/o Late P.Subba Reddy, Kurugunta (V&P), Anantapuramu Mandal,
**D2:**P.Jagan Mohan Reddy, S/o late P.Subba Reddy, Kurugunta (V&P),Anantapur (M)
**D3:**P.Jagannatha Reddy S/o Subba Reddy,, Kurugunta (V&P), Anantapuramu Mandal,
**D4:**P.Vijaya Bhaskar Reddy, S/o P.Subba Reddy, Kurugunta (V&P), Anantapur (M)
**D5:**P.Nagarathnamma, W/o G.Kesava Reddy, Rachanapalli Village, Anantapur (M)
**D6:**B.Sarojamma, Wife of B.Rama Krishna Reddy, D.No.4, Kalyandurg Road, Papampeta, Anantapur
**D7:**Ramatulasamma, W/o Late Narasimha Reddy, Kurugunta (V&P), Anantapuramu Mandal
**D8:**C.Leelavati, W/o C.Pulla Reddy, D.No.4/883, Kalyandurg Road, Papampeta, Anantapuramu
**D9:**Bommana Obi Reddy, S/o Bommana Ramakrishna Reddy, R/o East Narasapuram, Singanamala Mandal,
**D10:**P.Suryakala wife of P.Lakshminarayana Reddy, Kurukunta Village, Anantapur (M)
**D11:**P.Sri Devi W/o P.Jagannatha Reddy, Kurukunta Village, Anantapuramu Mandal,
**D12:**P.Pushpalatha W/o P.Jagan Mohan Reddy, Kurukunta Village, Anantapur (M)
**D13:**P.Padmavati W/o P.Vijaya Bhaskar Reddy, Kurukunta Village, Anantapur (M)
**D14:**Malinti Lakshmi Narayana, S/o late M.Narayanappa, Tapovanam, Anantapuramu Town,
**D15:**K.Bayapa Reddy son of K.Narayana Reddy, R/o Kattakindapalli Village, Anantapuram (M)
**D16:** M.Siva Reddy son of M.P.Narayana Reddy, R/o Kattakindapalli Village, Anantapur (M)
**D17:** M.Nagabhupal Reddy son of M.Surya Narayana Reddy, R/o Tadimarri Village Mandal,
**D20:**Garudappagari Rohini wife of G.Venkata Rao, R/o D.No.3-66, Tapovanam Anantapuramu Town.
**D21:**E.Akkamma wife of K.Narayana Reddy, R/o 12-824 Sai Nagar 4th Cross, Anantapuramu Town.
**D22:**Boggu Narappa son of B.Yellappa, R/o Nagireddy palli village, Anantapuramu Rural Mandal,.
**D25:**M.Radha Krishna Murthy S/o Vadiavarlu,, Dwaraka Nagar, Anantapuramu Town
**D26:**Ralla Palli Ramanjineyulu S/o R.Pedda Anjaneyulu,R/o Karutlapalli Village, Kuderu Mandal,
**D27:**C.Suresh Babu S/o C.Garudappa, R/o D.No.18-1-47, Neeruganti Street, Old Town, Anantapuramu Town.
**D28:**D.Srinivasulu son of D.Venkataramudu, R/o Bandameedapalli Village, Rapthadu Mandal,
**D29:**Jyothi Murali Krishna S/o J.Srinivasulu, R/o D.No.23-302, Amidala Street, Old Town, Anantapuramu Town.
**D30:**V.Narayana Reddy S/o V.Sankar Reddy, R/o M.Agraharam Village, Maddikeri Mandal, Kurnool District.
**D31:**R.Prasanna W/o R.Raja Gopal, R/o Karutlapalli Village, Kuderu Mandal,
**D33:**B.Akkamma W/o Late G.Sriramulu, R/o Kadadara Kunta village, Kuderu Mandal, Anantapur Dist.
**D34:**N.Mahaboob Basha S/o Late Syed Hussain, r/o D.No.9-594, Rajiv Colony Panchayat, Anantapuramu Town.
**D35.** N.Nabi Rasool S/oLate Syed Hussain, R/o D.No.8-594, Rajiv Colony Panchayat, Anantapuramu Town.
**D36:**P.Amarnath Reddy S/o P.Narayana Reddy, R/o Gulyam village, Kambaduru, Mandal,
**D37:**C.Venkata Lakshmamma wife of C.Rama Krishna Reddy,,R/oD.No.13-1-453, M.G.Colony, Anantapuramu Town.
**D38:**G.Mallikarjuna Reddy S/o Late G.Rami Reddy, R/o D.No.13-1-95, M.G.Colony, Anantapuramu Town.
**D40:**G.Ganga Devi W/o G.Chandrasekhar, r/o D.No.17-372-B92, Venugopal Nagar, Anantapuramu Town.
**D41:**G.Prameelamma wife of G.P.Narayana Swamy, r/o Kadadara Kunta Village, Kuderu Mandal,
**D42:**Mekala Vandana wife of M.Gopinatha, R/o D.No.13-2-445, Ramachandra Nagar, Anantapuramu Town
**D43:**G.Bala son of Kullayappa,R/o D.No.17-372-B92, Venugopal Nagar, Anantapuramu Town
**D44:**B.Srivani wife of B.Bala, R/o D.No.17-372-B92, Venugopal Nagar, Anantapuramu Town.
**D45:**Mekala Cheruvu Sumana wife of M.Ramu, D.No.13-2-445, Ramachandra Nagar, Anantapuramu Town.
**D46:**D.Vonnur Bee wife of D.Masthan Vali, Aged 56 years, D.No.17-726, Venugopal Nagar, Old Town, Anantapur

పై నెంబరు కేసులో Defendents అయిన మీ హాజరు నిమిత్తము 19-07-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

**(By order of the court)**
**N.R.K.MOHAN,**
**Advocate, Anantapuramu,**
**Cell:9440787100**

## ట్రిపుల్‌ఐటికి బెళుగుప్ప విద్యార్థిని ఎంపిక

**బెళుగుప్ప :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తలారి మధుశ్రీ 2వ విడతలో ఒంగోలు ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టి.మధుశ్రీ 2024-2025 విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 569 మార్కుల సాధించి మండల సెకండ్ టాపర్‌గా నిలిచింది.

**మహా రాజశ్రీ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
**O.S.No. 242/2023**

సద్దగించల లక్ష్మీ నారాయణ రెడ్డి. తండ్రి నారాయణ రెడ్డి వయస్సు 55 సంవత్సరాలు. చామలూరు గ్రామం, కొండాపురం మండలం, కడప జిల్లా. **...వాది**

**వర్సెస్**

సానేపల్లి రాజేశ్వరి, భర్త సుబ్బారెడ్డి, వయస్సు 28 సంవత్సరాలు, తాడిపత్రి టౌన్, మరియు మండలం, అనంతపురం జిల్లా. **...ప్రతివాది**

**దావా సమన్సు**

వాది, ప్రతివాది అయిన మీపైన దావా భాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టు నందు దావా దాఖలు చేసివారు. అట్టి దావాలో మీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 25.07.2025న పైకోర్టులో ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవచ్చును. లేనంతట మీకు పరోక్షంగా తీర్మానించబడును.

**వాయిదా తేదీ: 25.07.2025**

**//బై ది ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//**
**వై. సూర్య పెద్దిరాజు,**
**అడ్వకేటు,**
**జమ్మలమడుగు.**

**IN THE COURT OF THE Ist ADDL JUNIOR CIVIL JUDGE, ANANTHAPURAMU**
**I.A.No:317/2025 in I.A.No:291/2024 in I.A.No: 493/2022. in O.S.No:474/2020**

**BETWEEN:**
G Satyanarayana Reddy **...Petitioner/Plaintiff**
**AND**

**R7:**G.Manjunatha Reddy S/o Gundra Ramakrishna Reddy, Talupuru (Vi & Post), Atmakuru Mandal.Ananthapur Dist.
**R13:**G Vinutha D/o Gundra Obi Reddy. Door No 1/5, Talupuru (Vi & Post), Atmakuru Mandal, Anantapuramu District
**R18:**Gundra Suseelamma D/o Gundra Narayana Reddy and W/o Subba Reddy, Door No. 1/5, Talupuru (Vi & Post), Atmakuru Mandal, Anantapuramu District
**R20:**G Jayapradha D/o Gundra Rami Reddy (Late), D. No 2/38, Talupuru (Vi & Post), Atmakuru Mandal, Ananthapur Dist.
**R28:**Mangammagari Shakuntala D/o Mangammagari Krishna Reddy, Talupuru Village.Atmakuru Mandal. Ananthapur Dist.

**...Respondents/Proposed Defendants**

పై నెంబరు కేసులో Respondents అయిన మీ హాజరు నిమిత్తము 31- 07-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

**(By order of the court)**
**యం.నాగరాజు భూపతి,**
**న్యాయవాది, అనంతపురం,Cell: 9032326917**

**IN THE COURT OF THE Ist ADDL JUNIOR CIVIL JUDGE ANANTHAPURAMU**
**I.A.No.318/2025 in I.A. No.493/2022 in O.S.No.474/2020**

**BETWEEN:**
G.Satyanarayana Reddy **...Petitioner/Plaintiff**
**AND**

**R7:**G.Manjunatha Reddy S/o Gundra Ramakrishna Reddy, Talupuru (Vi & Post), Atmakuru Mandal. Anantapuramu District.
**R13:**G.Vinutha D/o Gundra Obi Reddy. Door No 1/5, Talupuru (Vi & Post), Atmakuru Mandal, Anantapuramu District
**R18:**Gundra Suseelamma D/o Gundra Narayana Reddy and W/o Subba Reddy, Door No. 1/5, Talupuru (Vi & Post), Atmakuru Mandal, Anantapuramu District
**R20:**G.Jayapradha D/o Gundra Rami Reddy (Late), D. No 2/38, Talupuru (Vi & Post), Atmakuru Mandal, Anantapuramu District
**R28:**Mangammagari Shakuntala D/o Mangammagari Krishna Reddy, Talupuru village. Atmakuru Mandal. Anantapuramu District

**...Respondents/Proposed Defendants**

పై నెంబరు కేసులో Respondents అయిన మీ హాజరు నిమిత్తము 31- 07-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

**(By order of the court)**
**యం.నాగరాజు భూపతి,**
**న్యాయవాది, అనంతపురం**
**Cell: 9032326917**

## రాత్రి 10 నుంచి హనుమాన్ జంక్షన్ రైల్వేగేట్లు మూసివేత

**గుంతకల్లు రూరల్ :** పట్టణంలోని ఆలూరు రోడ్డు కూడలిలో ఉన్న రైల్వే ఎల్‌సి గేటును రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకూ మూసివేయనున్నట్లు తహశీల్దార్ రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వేగేట్ మనుమతులు, ట్రాక్ సంబంధిత పనుల కోసం 16వతేదీ వరకూ రైల్వే ఎల్‌సి లైన్ మూతవేయనున్నట్లు తెలిపారు. ఇందుకు వాహనదారులు సహకరించాలని కోరారు.

## ప్రీమియం చెల్లించి బీమా పొందండి

**యల్లనూరు :** మండలంలోని రైతులు పంటలకు బీమా ప్రీమియం చెల్లించుకోవాలని బ్యాంకు మేనేజర్ క్రాంతికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 15వతేదీ వరకూ బీమా చెల్లించుకునేందుకు గడువు ఉందన్నారు.

**మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్ట్ లో**
**I.P. No. 11/2024**

**Between:**
షేక్ మహబూబ్ భాష **...అర్జీదారుడు/డెబిటార్**
**ఎదిరి**
ఎస్. హుస్సేన్ మరియు ఇతరులు **...రెస్పాండెంట్స్/క్రిడిటార్స్**

**To,**
**రెస్పాండెంట్ నెంబర్ 9 / క్రిడిటార్ నెంబర్ 9**
**R9**: ఆదినారాయణ రెడ్డి S/o లక్ష్మినారాయణ రెడ్డి, R/o పెద్ద పొలమడ గ్రామము, తాడిపత్రి మండలము, అనంతపురం జిల్లా.
**రెస్పాండెంట్ నెంబర్ 9 / క్రిడిటార్ నెంబర్ 9కు నోటీసులు**

**U/S. 10 OF THE PROVINCIAL INSOLVENCY ACT**

పై అర్జీలో అర్జీదారుడు తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చెయ్యమని పై ఇన్సాల్వెన్సి అర్జీని దాఖలు చేసుకొని ఉన్నారు. సదరు అర్జీను కోర్టు వారు మీ హాజరు నిమత్తము 06-08-2025 వ తేదిన వాయిదా వేసి ఉన్నారు. కావున ఆ దినము మీరు ఉదయం 10-30 గంటలకు పై కోర్టు ఎదుట ఖుద్దున గాని, లేక వకీలు ద్వార గాని హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనియెడల మీ పరోక్షములో కోర్టు వారు తీర్మానము చేయుదురు.

**(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**
**సి.రమేష్‌నాథ్ రెడ్డి**
**వై.హనీఫ్ బాష,**
అడ్వకేట్స్, తాడిపత్రి
**జెడ్.సతీష్,** అడ్వకేట్, గుత్తి

**IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE ANANTHAPURAMU**
**I.P.NO: 65/2022**

**Between:**
Sidavatam Ahamed Kowser **...Petitioner**
**And**
Gooty Bramham and Others **...Respondents**

**Notice to the Respondant No:3,4,5,6,8,9,10,11,13,14 and 15**

**R3:**K.Usha Rani, W/o K.Ravikumar, D.No.2/498, Teachers Colony Kotta, Near T.V.Tower, Anantapuram city.
**R4:**C.Chennama Naidu S/o C.Naidu, D.no.2/131, Bank Colony, Opp. Hero Honda Show room, Rudrampeta bypass, Anantapuram city.
**R5:**S.Noorjahan W/o S.Rafi Rafi Cheken center, IV Road, G. R. Function hall Road, Anantapuram city
**R6:**S.Hussan S/o S.Mastan , D.No.28/990, Hussan Chiken Center, NTR Road, Bhagyanagaar, Anantapuram city.
**R8:**T.Lakshminarayana S/o T.Venkatesh, D.No.12/750, Ashok Nagar, Ananthapuramu city,
**R9:**A.Sanath Set S/o A.Ramadas, Near Benaras Beckery, Opp.Chennkesave Swamy Temple, upstairs, Ramadas Cloths Stores, Avenue Road, Bangalore
**R10:**A.Subhahan S/o A.Mastan Sab, D.No.22/231,Opp.Jonna Iron Mart, Kalyandurg road, Anantapuram city,
**R11:**S.Mahaboob Basha(Gujiri) S/o Khadar Basha, D.No.193, L.I.G, upstairs, Massid Lane, Housing Boad Colony, Anantapuram city,
**R13:**S.Salma W/o Dada Business, D.No.28/2/1, Driver's Colony, Near Housing Bord, Anantapuramu
**R14:**A.Vijayalakshmi W/o Venkatesy, D.No. 18/681, Neelam Takis Road, Old Town, Anantapuram city,
**R15:**Besta Muthyalaiah S/o B.Narayana D.No.1/571, Rudram bypass Road, Rudrampeta, Anantapuram city,

పై నెంబరు కేసులో Respondents అయిన మీ హాజరు నిమిత్తము 30-07-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

**(By order of the court)**
**RACHAMALLU YERRISWAMY,**
**Advocate, Anantapuramu,**
**Cell:9440255096**

# పారిశుధ్య కార్మికుల సమ్మె నోటీసు

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గంటౌన్**

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మున్సిపాలిటీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని ఈనెల 16 నుంచి సమ్మెలోకి వెళ్లనున్నట్లు మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్‌ను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికులు చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరీ చేస్తున్నారన్నారు. అలాంటి వారికి సంక్షేమ పథకాలను వర్తింపజేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు వన్నూరుస్వామి, తిమ్మప్ప, శివకుమార్, తిప్పేస్వామి, లక్ష్మన్న, శేషాద్రి దుర్గమ్మ, లలితమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులను ఇతర ఆసుపత్రులకు పంపొద్దు

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు

**ప్రజాశక్తి-గుంతకల్లు**

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైదుభ్యలను డిప్యుటేషన్‌పై పంపడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు అన్నారు. వైద్యుడు డాక్టర్ మల్లికార్జున డిప్యుటేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డ్యూటీ చేస్తున్న డాక్టర్ మల్లికార్జునను డిప్యుటేషన్‌పై రాయదుర్గం పంపించారన్నారు. రోజూ గుంతకల్లుతోపాటు చుట్టుపక్కల ఉన్న మండలాల నుంచి వందల సంఖ్యలో రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారన్నారు. డాక్టర్ల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డాక్టర్ల సంఖ్యను పెంచాల్సింది పోయి ఉన్న డాక్టర్లు కూడా డిప్యుటేషన్‌పైన పంపించడం సరికాదన్నారు. ఇప్పటికైనా డిప్యుటేషన్‌పైన పంపించిన డాక్టర్లను తిరిగి స్థానిక ఆసుపత్రిలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు సురేంద్రబాబు, సంచార జాతుల రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, సభ్యులు అబ్దుల్లా, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులను ఆదుకోవాలి

**ప్రజాశక్తి-ఉరవకొండ**

ఆటోస్టాండ్‌ను ప్రారంభిస్తున్న యూనియన్ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంతోపాటు పోలీసులు, ఆర్‌టిఒల వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా నాయకులు సాకే నాగరాజు, మండల కార్యదర్శి విరూపాక్షి డిమాండ్ చేశారు. సోమవారం వజ్రకరూరు మండల పరిధిలోని గూళ్లపాళ్యం గ్రామంలో ఏర్పాటు చేసిన సిఐటియు అనుబంధ భగత్‌సింగ్ ఆటో యూనియన్ నూతన ఆటోస్టాండ్ బోర్డును సర్పంచు లక్ష్మన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులు యూనిఫామ్ కచ్చితంగా వేసుకోవాలన్నారు. తప్పనిసరిగా లైసెన్స్ చేపించుకోవాలని సూచించారు. ఆటోలో వచ్చే ప్రయాణికులతో గౌరవప్రదంగా మాట్లాడాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లైసెన్స్ ఉన్న కార్మికులకు సంవత్సరానికి రూ.15వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి శర్వానంద్, అధ్యక్షుని సుధాకర్, ఉపాధ్యక్షులు టి.శ్రీనివాసులు యాదవ్, కోశాధికారి జె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపంట పరిశీలన

**యాడికి :** మండల పరిధిలోని చిక్కేపల్లి, నిట్టూరు, తదితర గ్రామాల్లో వర్షాలు రాక దెబ్బతింటున్న పత్తి పంటను వైసిపి నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వర్షాలు రాక పంట మరుగుజ్జుగా తయారు కావడంతో నష్టపోతున్నామని రైతులు వాపోయారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ సంజీవరాయుడు, చందన వెంకటరామిరెడ్డి, చిక్కేపల్లి అశోక్‌రెడ్డి, సర్పంచు పచ్చార మేకలపల్లి చిన్న వెంకటనాయుడు, రాయలచెరువు రామాంజనేయులు, తూట్రాళ్లపల్లి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు ఘోరాలు

## విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

మృతిచెందిన పెద్దారెడ్డి

**యల్లనూరు :** మండల పరిధిలోని తిమ్మంపల్లి గ్రామానికి చెందిన పెద్దారెడ్డి (49) ఆదివారం రాత్రి విద్యుదాఘాతంతో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దారెడ్డి రెండేళ్ల నుంచి జూటూరు రామిరెడ్డికి చెందిన 8 ఎకరాల చీనీ తోటను కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇందులో భాగంగానే ఆదివారం రాత్రి చీనీచెట్లకు నీళ్లు పెట్టేందుకు తోటకు వెళ్లాడు. స్టార్టర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలి అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

## హత్యకేసులో నిందితులు అరెస్టు

**శింగనమల :** మండలంలోని ఇరువెందుల గ్రామంలో చోటు చేసుకున్న ఘర్షణలో మృతిచెందిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ టి.వెంటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని ఇరువెందు గ్రామంలో ఈనెల 3వతేదీన చోటు చేసుకున్న ఘర్షణలో శంకరయ్య మృతిచెందిన విషయం తెలిసిందే అన్నారు. ఈ కేసులో దాసరి ప్రభాకర్, దాసరి త్రినాథ్, దాసరి రమేష్, శేఖర్, నాగేంద్ర, రామచంద్ర, శ్రీనివాసులును నాయనపల్లి క్రాస్‌లో అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వర్మీకంపోస్ట్ షెడ్డును పరిశీలిస్తున్న కేంద్ర టీం సభ్యులు

## వర్మీకంపోస్ట్ షెడ్డు పరిశీలన

**పుట్లూరు :** మండలంలోని కుమ్మనమల పంచాయతీలో సెంట్రల్ టీం ఆఫీసర్ రామచంద్ర ఆధ్వర్యంలో సోమవారం వర్మీ కంపోస్ట్ షెడ్డుతోపాటు గ్రామంలోని వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అలివేలమ్మ, ఇఒఆర్‌డి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన నార్పల నాయకులు

**నార్పల :** టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడుయాదవ్‌ని మండల టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, విజయ్‌కుమార్ (బాబు), తదితరులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు వెంకట శివుడుయాదవ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాంపల్లి సాయినాథ్, నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**బొమ్మనహాల్ :** మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ విజయభాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

## డెంగీ మాసోత్సవ ర్యాలీ

**యాడికి :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాఘవేంద్ర కాలనీలో సోమవారం జాతీయ డెంగీ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ కాలనీలోని ప్రజలకు డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జ్వరాలు రాకుండా ఉండుటకు ప్రజలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేల్ సూపర్‌వైజర్ రామ్‌ప్రసాద్‌గౌడ్, ఎఎన్ఎం విజయ మేరీ, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు సులోచన, సుబ్బలక్ష్మి, సునీత, ముస్కిన, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలకు పరిష్కారం చూపాలి : ఆర్‌డిఒ

**కళ్యాణదుర్గం టౌన్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధితులు చేసుకున్న వినతులకు తక్షణం పరిష్కారం చూపాలని ఆర్‌డిఒ వసంతబాబు సూచించారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు.

అర్జీలకు విన్నవిస్తున్న ఫిర్యాదుదారులు

# చంద్రబాబుతో మోసం 'గ్యారెంటీ'

### వైసిపి సమన్వయకర్తలు శైలజానాథ్, రంగయ్య

**ప్రజాశక్తి-పుట్లూరు**

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో మోసం గ్యారెంటీ అని వైసిపి శింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్తలు సాకే శైలజానాథ్, తలారి రంగయ్య విమర్శించారు. 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమంలో భాగంగా వైసిపి మండల అధ్యక్షులు పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మండల కేంద్రంలో పోస్టర్లు విడుదల చేశారు. ఇందులో భాగంగా 2024 ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రజలను వంచిస్తున్న తీరును వివరిస్తూ వైసిపి రూపొందించిన 'బాబు షూరిటీ-మోసం గ్యారంటీ' అనే క్యూఆర్ కోడ్ స్కాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేస్తున్న తీరును ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నయవచన చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం ఇంతవరకు అందలేదన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగ చేశారన్నారు. 18 ఏళ్ల నిండి 59 ఏళ్ల వయసు వరకూ మహిళలకు నెలకు రూ.1500 వందలు ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఆయా హామీలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు భూమిరెడ్డి నాగార్జునరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రామాంజులరెడ్డి, ఆదినారాయణరెడ్డి, విశ్వనాథరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**యల్లనూరు :** వైసిపి ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న 'రీకాలింగ్ చంద్రబాబు' నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలో వైసిపి నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు గత సార్వత్రిక ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. ఆయా హామీపై రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి పసుపులేటి పద్మావతి, జడ్పిటిసి భోగాతి విజయ ప్రతాప్‌రెడ్డి, కల్లూరు ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్లూరులో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

**బుక్కరాయసముద్రం :** మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో 'రీకాలింగ్ చంద్రబాబు'కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, నాయకులు గువ్వల పెద్ద వెంకటరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ భాస్కర్, సర్పంచు పార్వతి, నాయకులు ముసలన్న పూల నారాయణస్వామి, మడకశిర చంద్రమోహన్, చికెన్ నారాయణస్వామి, ముత్యాల సీనా, వరకూటి కాటమయ్య, గంగరాజు, భయపరెడ్డి, ముత్యాల రంగ, రేకులకుంట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఐక్య మాదిగ సమాజ్ నాయకులు

## ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలి

**పామిడి :** జిల్లాలో పేదలకు సేవలు అందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టుకు ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలని కోరుతూ ఐక్య మాదిగ సమాజ్ ఆధ్వర్యంలో సోమవారం 'సేవ్ ఆర్డీటీ' వంద గంటల దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన దీక్షను ఐఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలువ వెంకటేష్ ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దీక్షకు బంజారా సంఘం సురేష్‌నాయక్, భారతీయ భీమ్‌సేన వ్యవస్థాపక అధ్యక్షులు జైభీమ్ రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు సాకే ఓబులేసు మద్దతు తెలిపారు. దీక్షలో వెంకటేష్, దేవరపల్లి లక్ష్మీనారాయణ, కొండాపురం సుధీర్, లక్ష్మి, సుదర్శన్, కొండాపురం సూర్యనారాయణ, పామిడి ప్రసాద్, దివ్యాంగుల సంఘం సభ్యులు కేశవాచారి, శేఖర్, సర్వేస్, దేవరపల్లి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థికసాయం

**కళ్యాణదుర్గం టౌన్ :** పట్టణంలోని 19వ వార్డు రచ్చపృకుంటకు చెందిన పేద విద్యార్థి నాగమహేష్‌కు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి సోమవారం ఆర్థికసాయం అందజేశారు. నాగమహేష్ ఐటిఐ చదువుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. విద్యార్థికి తండ్రి లేకపోవడంతో తల్లి ముత్యాలమ్మ కూలిపని చేసుకుంటూ జీవనం సాగించేది. విషయం తెలుసుకున్న హనుమంతరాయచౌదరి విద్యార్థికి రూ.5వేలు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్, గడ్డం రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉన్నం

## ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యకు డిమాండ్

**ఉరవకొండ :** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న ప్రయివేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం అనంతపురంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా పరిష్కారక వేదిక కార్యక్రమంలో కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, నాయకులు బాబు, భార్గవ్, రాకేష్, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### 'తొలి అడుగు'లో ఎమ్మెల్యేలు

**ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ అన్నారు. మండల పరిధిలోని బుగ్గసంఘాల, దోసలేడికి గ్రామాల్లో సోమవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం చేపట్టారు.ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవ్వతాతల పెన్షన్ రూ.3 నుంచి రూ.4వేలకు పెంచామన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం వంటి పథకాలను అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుంతకల్లు ఇన్‌ఛార్జి గుమ్మనూరు నారాయణస్వామి, టిడిపి నాయకులు కెసి హరి, బండారు ఆనంద్, చికెన్ జగన్, సుబ్బయ్య, శివమూర్తి, రాగుల వెంకటేష్, కటారి సూరి, జీలకర్ర సుధాకర్, దామోదర్, శంకరప్ప, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారితో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ సోదరులు

**అనంతపురం కలెక్టరేట్ :** రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలో అనంతపురాన్ని నెంబర్.1 స్థానంలో నిలుపుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. సోమవారం 26వ డివిజన్ హమాలీ కాలనీలో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తమ్మినేని వేణుగోపాల్, కేశవ నాయుడు, గడ్డం సుబ్రమణ్యం, బుగ్గయ్య చౌదరి, గౌస్‌మొద్దీన్, సరిపూటి రమణ, ఫిరోజ్‌అహ్మద్, సంగా తేజస్విని, బల్లా పల్లవి, సరళ, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ఆర్డీటీని కాపాడుకోవడమే అందరి లక్ష్యం

**శింగనమల :** పేదల కల్పతరువైన ఆర్డీటీని కాపాడుకోవడమే మనందరి లక్ష్యం కావాలని ఆర్డీటీ పరిరక్షణ జెఎసి కన్వీనర్ సాకే హరి అన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ శేషారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ జిల్లా నుంచి తరలిపోతే పేదల బతుకుల్లో చీకట్లు అలుముకుంటాయన్నారు. నిరంతరం పేదల మన్ననలు పొందుతున్న ఆర్డీటీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి కో కన్వీనర్ దండువారిపల్లి సాకే రాజు, సుగమంచి శ్రీనివాసులు, శివమూర్తి, పుష్ప, రామాంజనేయులు, శశికళ, శ్యామ్, హనుమంతు, నాగేంద్రమ్మ, పెద్దక్క, సిబిటిలు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాలపై స్పష్టత ఇవ్వాలి

**రాయదుర్గం :** పట్టణంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి అడ్మిషన్లకు సంబంధించి విద్యార్థుల మార్కులు, సీట్ల కేటాయింపునకు సంబంధించిన జాబితా బయటపెట్టాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ మోడల్ స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు సీట్లు ఇవ్వకుండా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వారికి సంబంధించిన వాళ్లకి మాత్రమే సీట్లు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజు, సహాయ కార్యదర్శి తరుణ్, మున్నా, సచిన్, బాలు, కిరణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీల ఏర్పాటు

**బుక్కరాయసముద్రం :** మండలంలోని జంతలూరు, నీలంపల్లి, చెదుల్లా, నీలారెడ్డిపల్లి, కొర్రపాడు, రోటరీపురం గ్రామాలకు చెందిన టిడిపి కమిటీలను సోమవారం ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, నాయకులు శ్రీధర్‌బాబు, అశోక్, లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, కేశన్న, రవీంద్ర, సోము, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపదను సృష్టించాలి

**పెద్దవడుగూరు :** పంచాయతీలోని పలు కాలనీల నుంచి వచ్చిన తడిపొడి చెత్త నుంచి సంపదను సృష్టించి పంచాయతీ ఆదాయం పెంచాలని జెడ్పీ సీఈవో శివశంకర్ సూచించారు. సోమవారం పెద్దవడుగూరులోని చెత్తనిల్వ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న చెత్త ద్వారా ఆదాయం పెంచే మార్గాన్ని ఎంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం పంచాయతీలకు ఇస్తున్న నిధులతోపాటు చెత్త నిల్వకేంద్రాలతో ఎరువులు, ఇతర వాటిపై దృష్టి సారించాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బారెన్‌సాబ్, ఇఒఆర్‌డి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయాలకు సన్మానం

**గుత్తి :** పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న నలుగురు ఆయాలను ప్రధానోపాధ్యాయుడు సుంకన్న ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలోని ఆవరణతోపాటు తరగతి గదులు, మరుగుదొడ్లను ఆయాలు శివమ్మ, జయమ్మ, సుభాషిని, నారాయణమ్మ ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వస్తున్నారు. దీంతో వారి సేవలను గుర్తిస్తూ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఆయాలతోపాటు నైట్ వాచ్ మెన్ రామాంజనేయును శాలువా, పూలమాలలతో సత్కరించారు.

# మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై ఎమ్మెల్యే ఆరా

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్థలాల ఆక్రమణపై వెంటనే నోటీసులు ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, ఎస్ఈ చంద్రశేఖర్, పబ్లిక్ హెల్త్ ఆదినారాయణ, ఈఈ షాకీర్, డిఈ నరసింహులు, టౌన్ ప్లానింగ్ అధికారిణి శిరీష ఇతర అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో డంపింగ్ యార్డ్, మున్సిపల్ స్థలాల ఆక్రమణ, పరిశుభ్రత, నగరంలో అభివద్ధికి పనుల వివరాలకు సంబంధించి నివేదికలు, ఇది వరకే అనుమతులు పొందిన పనులు ఎంత వరకు వచ్చాయన్న వాటి గురించి చర్చించారు. ముఖ్యంగా మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై ఇది వరకే వచ్చిన ఫిర్యాదుల మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఆరా తీశారు. గత ఐదేళ్లలో మున్సిపల్ స్థలాల కబ్జా జరిగినట్టు ఫిర్యాదులు వచ్చాయని ఇటువంటి వాటిపై సర్వేలు నిర్వహించాలన్నారు. ఎక్కడైతే స్థలాలు ఆక్రమణకు గురయ్యాయో వాటిని గుర్తించాలన్నారు. సంబంధిత స్థలాల్లో ఉన్న వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో చెత్తను క్లియర్ చేసే పనులు త్వరగా ప్రారంభించాలన్నారు. అక్టోబర్ 2 నాటికి చెత్త లేకుండా చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ తరలింపు అంశంపై కూడా కమిషనర్ తో చర్చించారు. అలాగే నగరంలో ఇప్పటికే జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు ఎంత వచ్చాయన్నది తెలుసుకున్నారు. కొత్తగా చేపట్టాల్సిన వాటిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తాము కాలనీల్లో తిరుగుతున్నప్పుడు అక్కడక్కడ అపరిశుభ్రత కనిపిస్తోందని.. శానిటేషన్ సిబ్బంది పని తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సిబ్బంది పనితీరులో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## వివేకానంద పాఠశాలను సీజ్ చేయాలి

### విద్యార్థి సంఘాల జెఎసి నాయకులు

**ప్రజాశక్తి-ఉరవకొండ**

అధిక ఫీజులు వసూలు చేస్తూ పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఉరవకొండలోని వివేకనంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సీజ్ చేయాలని విద్యార్థి జెఎసి నియోజకవర్గ అధ్యక్షులు పురుషోత్తం, గౌరవాధ్యక్షులు మేనుగా ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థి జెఎసి ఆధ్వర్యంలో ఉరవకొండలోని వివేకానంద స్కూల్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద స్కూల్ యాజమాన్యం జీవో నెంబర్ 1 తుంగలో తొక్కి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాది ఫీజులు వసూళ్లు చేస్తున్నారన్నారు. వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జెఎసి వర్కింగ్ ప్రెసిడెంట్ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి హిరణ్య, ఉపాధ్యక్షులు పృథ్వీరాజ్, భీమేష్, సలహాదారుడు రాజశేఖర్, అధికార ప్రతినిధి గణేష్, కోశాధికారి రాము, కార్యవర్గ సభ్యులు చిరంజీవి, ప్రిన్స్, సాకే మహీంద్ర, రామాంజనేయులు, ఆనంద్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

## తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

**పుట్లూరు :** మండల పరిధిలోని కడవకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో కాలనీవాసులు పంచాయతీ కార్యదర్శి ఈశ్వరమ్మకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కొద్దినెలలుగా హైస్కూల్ ఏరియా కాలనీకి తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నా పట్టించుకునే వారు లేరన్నారు. కావున వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎపి కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్తార్ గోపాల్‌యాదవ్, ఎన్.గోపాలకృష్ణ, స్థానికులు పెద్దిరెడ్డి, మారుతి, ఎర్రిస్వామి, రంగమ్మ, అలివేలమ్మ, లక్షీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి

### తహశీల్దార్ మునివేలు

**ప్రజాశక్తి-బొమ్మనహాల్**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహశీల్దార్ మునివేలు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో విఆర్‌ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కువగా తల్లికి వందనం, రైతు సహాయ నిధి పడలేదనే ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. వీటితోపాటు జాయింట్ ఎల్‌పిల సమస్యలు ఉన్నాయన్నారు. ఆయా సమస్యల పరిష్కారంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేగాకుండా ప్రజల ఆధార్ కార్డు అప్‌డేట్, బ్యాంకులో ఇకెవైసి, పట్టాదారు పాసుపుస్తకాల మార్పువంటి వాటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ బాలకృష్ణ, విఆర్‌ఎల సంఘం నాయకురాలు సుజాత, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

**ఉరవకొండ :** బదిలీపై వెళ్లిన వచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని రేణుమాకులపల్లి జిల్లా ఉన్నత పరిషత్తు పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గాయత్రి, మురళి, ఉషారాణి, ఆదిలక్ష్మి, రిటైర్డ్ హెడ్మాస్టర్ సంజప్ప, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు సాకే భాస్కర్, దావూద్, లక్ష్మన్న, సుమయాబేగం, వసంతమ్మ, వరలక్ష్మి, అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

# మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**ప్రజాశక్తి-అనంతపురం**

మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రజాశక్తి అనంతపురం గడ్డం సుబ్రహ్మణ్యం నివాసంలో మాజీ సైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మాజీ సైనికల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు షేకన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మాజీ సైనికులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. ఇళ్ల స్థలాలు, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలోని నిర్ణయం తీసుకుందని.. కానీ అది ఇప్పటికీ అమలు కాలేదన్నారు. భూ సమస్యలు, వ్యక్తిగత, గన్ లైసెన్స్ సమస్యలు, నూతనంగా రిటైర్డ్ అయిన సైనికుల కోసం భూ కేటాయింపుల సమస్యల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు గురించి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి అమలయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ స్థాయిలో జరగాల్సిన వాటి గురించి కచ్చితంగా అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం అనంతపురం జిల్లా మాజీ సంక్షేమ సంఘానికి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగవరం రవి, వీకే రంగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర రావు, కోశాధికారి తిమ్మారెడ్డి, మహమ్మద్ ఈర్షద్, శివ శంకర్, బాల నాగప్ప తో పాటు అనేక మంది మాజీ సైనికులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి